


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 18 మే 2024 9 పేజీలు

# చెరువు శిఖం భూమి
# దర్జాగా కబ్జా



- ఫుల్ ట్యాంక్ లెవెల్ భూమిని మట్టితో పూడ్చిన అక్రమార్కులు
- వాణిజ్య అవసరాలకు ఎఫ్టిఎల్ భూముల వాడకం
- పట్టించుకోని అధికారులు

సూర్య జగిత్యాల

జగిత్యాల జిల్లా కేంద్రంలోని చెరువు శిఖం భూములను అక్రమార్కులు దర్జాగా కబ్జా చేస్తున్నారు. ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్ టి ఎల్) భూములను మట్టితో పూడ్చి వేసి వాణిజ్య అవసరాలకు వాడుతున్నారు. జిల్లా కేంద్రంలో ఇంత బహిరంగంగా అక్రమార్కులు చెరువు భూమిని కబ్జా చేస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని నిజామాబాద్ వైపు ఇందిరానగర్ పక్కన ప్రధాన రహదారిని ఆనుకొని కండ్లపెల్లి చెరువు ఉంది. ఈ చెరువు పట్టణ పరిసర గ్రామాల ప్రజల అవసరాలు తీర్చడమే కాక చెరువు ఆయకట్టు పరిధి భూములు సాగవుతూ ఉంటాయి. అంతేకాకుండా మత్స్యకారులు చేపల పెంపకం ద్వారా ఉపాధి పొందుతుంటారు.

2లో

పాత కక్షల నేపథ్యంలో అన్నదమ్ముల
# దారుణ హత్య
- సంఘటనా స్థలంలో అన్న మృతి
- చికిత్స పొందుతూ తమ్ముని మృతి



సూర్య జగిత్యాల

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామంలో గురువారం అర్ధ రాత్రి దారుణం జరిగింది. పాత కక్షల నేపథ్యంలో అన్నదమ్ములపై కర్రలతో దాడి చేశారు. ఈ దాడిలో అన్న సంఘటనా స్థలంలోనే మృతి చెందగా తమ్ముడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. గోపులాపూర్ కు చెందిన బుర్ర నవీన్ అతని స్నేహితులతో కలిసి అన్నదమ్ములైన దీటి శ్రీనివాస్, మహేష్‌లపై కర్రలతో దాడి చేశారు. ఈ దాడిలో అన్న శ్రీనివాస్ (36) అక్కడికక్కడే మృతి చెందగా తమ్ముడు మహేష్ (33) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పాత గొడవల నేపథ్యంలో జరిగిన ఈ ఘటన నేపథ్యంతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి చోటుచేసుకుంది. గ్రామస్తుల సమాచారం మేరకు బుగ్గారం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు రిజిస్టర్ చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ధర్మపురి సిఐ రామ్ నరసింహా రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.



అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను
# సత్వరమే పూర్తి చేయాలి..
- పాఠశాలల ప్రారంభానికి ముందే స్కూల్ యూనిఫార్మ్స్ బుక్స్ అందించాలి..
- ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి..
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

సూర్య కరీంనగర్ ప్రతినిధి

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చేపట్టిన పనులను సత్వరమే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం (మిగతా 2లో)

రైతుల భూముల నుండి
# అక్రమంగా మట్టి తోడివేత
సూర్య - సుల్తానాబాద్
- మట్టి తరలింపును అడ్డుకున్న రైతులు

2లో






# రైతు సమస్యలపై బీజేపీ రణభేరీ..
- నేడు బీజేపీ నేతల వడ్ల కల్లాల సందర్శన
- 20న తహిసిల్దార్, కలెక్టర్లకు వినతి పత్రాలు
- 21న అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో దీక్షలు
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్

8లో



సూర్య కరీంనగర్ ప్రతినిధి

# చెరువు శిఖం భూమి దర్జాగా కబ్జా

**సూర్య జగిత్యాల**

అయితే జగిత్యాల జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత ఈ ప్రాంతంలో భూముల ధరలకు రెక్కలు వచ్చి ధరలు అమాంతం పెరిగిపోయాయి. ఈ నేపద్యంలో ప్రధాన రహదారిని అనుకొని ఉన్న కండ్లపెల్లి చెరువు శిఖం భూములపై అక్రమార్కుల కన్ను పడింది. తమకు ఉన్న ఎఫ్టీఎల్ పట్టాలను చూపుతూ నిబంధనలకు విరుద్ధంగా చెరువు శిఖం భూమిని మట్టితో పూడ్చి వేసి వాటిలో వాణిజ్యపరమైన లావాదేవీలు జరుపుతున్నారు. ఇటీవల ఈ ప్రాంతంలో పట్టా భూమి కలిగిన ధర్మపురికి చెందిన వ్యక్తి తన భూమిని ఓ సంస్థకు సెల్ టవర్ నిర్మాణానికి లీజుకు ఇచ్చి అందులో దారి నిర్మాణం కోసం మట్టి పోస్తుండగా కొందరు మత్స్యకారులు అభ్యంతరం తెలిపి నీటిపారుదల శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు అక్కడి పనులు నిలిపివేసి స్థల యజమానికి నోటీసులు జారీ చేశారు. ఇదే ప్రాంతంలో మరో వ్యక్తి ఏకంగా టిప్పర్లతో వందలాది ట్రిప్పుల మట్టి తెప్పించి చెరువును నింపి చెరువు కబ్జాకు పాల్పడ్డాడు. నిబంధనల ప్రకారం చెరువు శిఖం భూమిలో ఎలాంటి మట్టి నింపడం, నిర్మాణాలు చేయరాదు. చెరువులో నీరు సామర్ధ్యానికి తక్కువ ఉన్నప్పుడు పంటలు సాగు చేసుకోవాలి, చెరువు నిండి ఉన్నప్పుడు పంటలు కూడా వేయరాదు. కాని అక్రమార్కులు చెరువులో మట్టి నింపి వాణిజ్య పరంగా వాడుకుంటున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**జగిత్యాల పట్టణానికి పొంచి ఉన్న ప్రమాదం**

జగిత్యాల పట్టణాన్ని ఆనుకొని ఉన్న కండ్లపల్లి చెరువు శిఖం భూమిని అక్రమార్కులు కబ్జాకు పాల్పడటం వల్ల రాబోయే రోజుల్లో పట్టణ శివారు ప్రాంతాలకు ప్రమాదం పొంచి ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు చెరువును మట్టితో పూడ్చి వేయడంతో వర్షాకాలంలో చెరువు సామర్థ్యాన్ని మించి నీరు చేరి చెరువుకు మరోపక్క నిర్మించిన కట్ట తెగిపోయి పట్టణ పరిధిలోని ఖిలగడ్డ, ఉప్పరిపేట, కండ్లపల్లి ప్రాంతాలు నీట మునిగే ప్రమాదం ఉంటుంది. ఈ చెరువు పై ఆదారపడి జీవించే మత్స్యకారులు ఉపాధి కోల్పోనున్నారు.

**నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటాం**

**- రాజన్న, డిఈ, నీటి పారుదల శాఖ**

కండ్లపల్లి చెరువులో మట్టి నింపిన వారిని గుర్తించి వారికి నోటీసులు జారీ చేస్తాం. శిఖం భూమిలో నింపిన మట్టిని తీసివేయించి ఎఫ్టిఎల్ భూమిని కాపాడుటకు చర్యలు చేపడతాం. నిబంధనలు ఉల్లంగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను సత్వరమే పూర్తి చేయాలి..

**(మొదటి పేజీ తరువాయి)**

హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, ధాన్యం కొనుగోల్లు, ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 20 రోజుల్లోగా పాఠశాలల్లో మౌలిక వసతులకు సంబంధించిన పనులన్నింటినీ పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్లు ఫస్ట్ ప్రియారిటిగా తీసుకొని వర్క్స్ పూర్తి చేయించాలని పేర్కొన్నారు. పాఠశాలలు ప్రారంభానికి ముందే విద్యుత్, తాగునీరు సరఫరా, కలరింగ్, టాయిలెట్స్, అదనపు తరగతి గదుల నిర్మాణం పనులు కంప్లీట్ చేయాలని సూచించారు. పాఠశాలలన్నీ న్యూ లుక్ తో కనపడేలా వర్క్స్ పూర్తి చేయించాలని స్పష్టం చేశారు. పనులన్నీ నాణ్యతతో ఉండేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలని సూచించారు.అదేవిధంగా విద్యార్థులకు స్కూల్ యూనిఫార్మ్స్ త్వరగా అందించా లని పేర్కొన్నారు. ఈ మేరకు యూనిఫామ్ మెజర్మెంట్లు, స్టిచ్చింగ్ తొందరగా పూర్తి చేయించి విద్యార్థులకు అందించాలని




సూచించారు. ఈ విషయంలో కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే టెక్స్ట్ బుక్స్ పాఠశాలల ప్రారంభానికి ముందే 100% అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు అరేంజ్మెంట్స్ చేసుకోవాలని సూచించారు. స్కూల్ యూనిఫార్మ్స్, టెక్స్ట్ బుక్స్ అందించే విషయంలో జాప్యం జరగవద్దని స్పష్టం చేశారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ పూర్తి అయిన తర్వాత యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం కొనసాగు తుందని స్పష్టం చేశారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారం పై దృష్టి సారించాలని పేర్కొన్నారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న ధరణికి సంబంధించిన దరఖాస్తులను సైతం పరిష్కరించా లని సూచించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోల్లను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలుగ కుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు. తేమ శాతం వచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే తూకం వేసి బ్యాగింగ్ చేయాలని సూచించారు. వెంట వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని పేర్కొన్నారు. తరుగు పేరిట రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిల్లర్లు కిరికిరి పెట్టకుండా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలని చెప్పారు. అదేవిధంగా నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా సీఎంఆర్ డెలివరీ చేయాలని సూచించారు. ఈ అంశంలో జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. సీఎంఆర్ లక్ష్యసాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డిఓ కే మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, సివిల్ సప్లై జిఎం రజనీకాంత్, ఇన్చార్జి డి సి ఎస్ ఓ సురేష్ రెడ్డి, డి ఆర్డీఓ శ్రీధర్, డీఈవో జనార్ధన్ రావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# రైతుల భూములు నుండి అక్రమంగా మట్టి తోడివేత

**సూర్య - సుల్తానాబాద్**



మండలంలోని కనుకుల గ్రామ శివారులోని గుండ్లకుంట లో చల్లూర్ చెక్ డ్యామ్ నిర్మాణం కోసం ఫిబ్రవరిలో 50వేల క్యూబిక్ మీటర్లకు రాయల్టీతో మట్టిని తరలించారు. గత మూడు రోజుల నుండి అదే పర్మిషన్ తో తమ పట్టా భూముల నుండి సదరు కాంట్రాక్టర్ మట్టిని అక్రమంగా చెక్ డ్యామ్ కు తరలిస్తున్నాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుండ్లకుంట ను ఆనుకొని ఉన్న రైతుల పట్టా భూములు సర్వేనెంబర్ 800 నుండి 805 లలో 5 ఎకరాలలో తమ పొలాల్లోకి అక్రమంగా చొరబడి మట్టిని దౌర్జన్యంగా తోడేస్తూ చెక్ డ్యామ్ కు తరలిస్తుండగా రైతులు అక్కడకు చేరుకొని మట్టిని తోడేస్తున్న వ్యక్తులతో మాట్లాడి పనులను నిలిపివేశారు. బాధిత రైతులు సంబంధిత అధికారులకు విషయాన్ని తెలుపగా రైతుల పంట పొలాల్లో మట్టి తీసే అనుమతులు ఎవరికి ఇవ్వలేదని అధికారులు తెలిపారని రైతులు అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రైతుల పంట పొలాల్లో నుండి అక్రమంగా మట్టిని తోడేస్తూ చెక్ డ్యామ్ కు తరలించడాన్ని నిలిపివేసి తమ రైతుల పంట పొలాలను కాపాడాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు.

## వర్షపు నీరు తొలగించేందుకు కాలువల ఏర్పాటు...

**సూర్య మెట్‌పల్లి:-**



అకాల వర్షానికి రోడ్ల పై నీరు నిల్వ ఉండడంతో మురుగు కాలువలోకి పంపించేందుకు పట్టణంలో పలు చోట్ల మున్సిపల్ సిబ్బంది కచ్చ కాలువలు ఏర్పాటు చేసి, మెయిన్ డ్రైనేజ్ లను క్లిన్ చేయించారు. జవాన్ లు ముజీబ్, నిజాం లు ఉన్నారు.

## ఘనంగా గంగాదేవి బోనాల మహోత్సవం



**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలోని పెద్ద చెరువు గట్టు మీద కొలువైన గంగాదేవి ఆలయం లో శుక్రవారం గంగపుత్రసంఘం సభ్యులు బోనాల ఉత్సవాలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆలయంలో పురోహితులు చెరుకు మహేశ్వరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు,హోమం నిర్వహించారు.అనంతరం గంగ మాత శివుని కళ్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు పూజ కార్యక్రమ విశిష్టత వివరిస్తూ,చెరువు లను కాపాడుకోవడమే గంగమ్మ ఉత్సవాల ప్రత్యేకత అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగపుత్రసంఘం అధ్యక్షులు కామని రజనీ కుమార్,కార్యదర్శి హరీశ్ కుమార్,ఉపాధ్యక్షులు చంద్ర ప్రకాశ్,సభ్యులు మాసపేట మల్లయ్య, వెంకట్రాజం,తెలుగు పండితులు కామని లక్ష్మయ్య, సూర్యప్రకాశ్,రాజేశం, భూమరాజం,కామని నరేశ్, తోపారపు రమేశ్,అరవింద్,ప్రభాస్,మాసపేట రాజ్ కుమార్,చిన్న నర్సయ్య,గంగాధర్,మురళి,పల్లి కొండ లక్ష్మీ నారాయణ,పురోహితులు చెరుకు మధుసూదన్,మహేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మేక మృతి

**సూర్య ఎండపల్లి**



విద్యుత్ షాక్ తో మేక పోతు మృతి చెందిన సంఘటన శుక్రవారం ఎండపల్లి మండలంలోని గుల్లకోట గ్రామంలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వనం ధర్మయ్య మేకలు పెంచుతూ జీవనం సాగిస్తున్నాడు. జీవాల కోసం రేకుల షెడ్డు నిర్మించాడు.రోజు మాదిరిగాన మేకలు మేపుతుండగా సాయంత్రం కురిసిన వర్షాలకు,సర్వీస్ వైరు ఫెయిల్ అయ్యి రేకుల షెడ్డు కు తగిలి విద్యుత్ షాక్ రాగా సుమారు 25 వేల రూపాయల మేక పోతు అక్కడికక్కడే మృతి చెందింది.రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబం కావడం తన కళ్ళ ముందే పెంచుకున్న మేక పోతు విద్యుత్ ఘాతంతో మృతి చెం దడంతో ధర్మయ్య రోదనలు మిన్నంటాయి. జీవనోపాధి లో భాగంగా మేక కోల్పోవడం తో ప్రభుత్వం బాధితుడిని ఆదుకోవాలని స్థానికులు కోరారు.

## ఆర్గానిక్ ప్రొడక్ట్స్ దుకాణం ప్రారంభించిన టిపిసిసి డెలిగేట్

**సూర్య మెట్‌పల్లి:-**

ఇబ్రహీంపట్నం మండలం వేముల కుర్తి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, ఎంపీటీసీ సుదర్శన్ కుమారుడు పట్టణంలో ప్రోవేద ప్రొడక్ట్స్ దుకాణంను ఏర్పాటు చేయగా టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు శుక్రవారం ప్రారంభించారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.



# బోనస్ బోగస్ కాకూడదు

- అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలి
- సిపిఎం డిమాండ్

**సూర్య, హుజురాబాద్**




దేశానికి వెన్నుముక లాంటి రైతన్నకు ఇచ్చే బోనస్ బోగస్ గా మారకూడదని, అన్ని రకాల వడ్ల రకాలకు బోనస్ 500 రూపాయలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో ఆయన మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, రైతులు పండించిన అన్ని రకాల వడ్లకు బోనస్ వర్తింపచేయాలని అన్నారు. అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. సన్న బియ్యం పండించే రైతులకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్ కు రూపాయలు 500 బోనస్ చెల్లిస్తామన్న ప్రకటనతో రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. గురువారం కురిసిన అకాల వర్షానికి పలుచోట్ల ధాన్యం తడిసిందని, మామిడి కాయలు నేలరాలాయని, పిడుగుపాటుతో ఆవులు, గేదెలు చనిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం అందుకు తగ్గట్టు చర్యలు తీసుకోకవడం విచారకరమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు దొడ్డు వడ్లను 80 శాతం పండిస్తారని, సన్న వడ్లను 20 శాతం మాత్రమే పండిస్తారని అన్నారు. దొడ్డు వడ్లను పండించే రైతులు అధికులు సన్న, చిన్నకారు రైతులేనని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా క్వింటాల్ వడ్లకు రూపాయలు 500 బోనస్ చెల్లిస్తామంటూ వాగ్దానం చేసిందని, కానీ సన్న బియ్యం, దొడ్డు బియ్యం అంటూ ఎక్కడ ప్రస్తావించలేదని అన్నారు. ఇప్పుడు సన్న బియ్యం పండించే రైతులకు మాత్రమే బోనస్ వస్తుందనే వార్తలు రైతులను తీవ్ర ఆందోళన గురిచేస్తున్నాయని అన్నారు. ఈ యాసంగి సీజన్ నుండి బోనస్ చెల్లింపు వర్తింపజేయాలని, అన్నదాతలలో ఉన్న ఆందోళన తొలగించడం కోసం ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు వెలమారెడ్డి రాజిరెడ్డి, జిల్లా నాయకులు గుండేటి వాసుదేవ్, మండల నాయకులు ఎండి. హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికో హెల్త్ కేర్‌కి ఎంపికైన శ్రీ చైతన్య డిగ్రీ విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణం మంకమ్మతోటలోని శ్రీ చైతన్య డిగ్రీ, పిజీ కళాశాలలో మెడికో హెల్త్ కేర్ సర్వీస్ కంపెనీ వారు మంగళవారం రోజు నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్ కి విశేష స్పందన లభించిందని కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 110 మంది చివరి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్న ఈ ఇంటర్వ్యూలో వివిధ దశలలో జరిగిన ఎంపిక ప్రక్రియలో 21 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని, వారికి వార్షిక వేతనం 2.5 లక్షలు ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా తమ సంస్థ పనిచేస్తుందని, ప్రతి విద్యా సంవత్సరంలో దాదాపు 100 మంది శ్రీ చైతన్య డిగ్రీ విద్యార్థులు బహుళ జాతి సంస్థలకు ఎంపికవడమే దీనికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ డా ఎల్ శ్రీనివాస్, డా వి స్వర్ణలత, వైస్ ప్రిన్సిపాల్ ఎస్ కృష్ణారెడ్డి కళాశాల సిబ్బంది , కంపెనీ ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్రహ్మంగారి ఆరాధనోత్సవ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో బ్రహ్మంగారి ఆరాధనోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బ్రహ్మం గారు సజీవ సమాధి జరిగి 331 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నవగ్రహ పూజ, హెూమం, బ్రహ్మంగారి సజీవ సమాధి ఘట్టం, పూజా కార్యక్రమాలను బ్రహ్మశ్రీ కోటగిరి ప్రవీణ్ శర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కస్తూరి నరేంద్ర చారి, మునిగంటి నాగరాజు, రావుల వేణు, తేలుకుంట్ల వేణు, శ్రీను, రావుల బిక్షపతి, గుగ్గిల రాజేంద్ర ప్రసాద్, పొన్నోజు సుధాకర్ చారి, రంగు పండరి, వలబోజు రాంబాబు తదితరులు పాల్గొన్నారు. పావని మనోహర్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది.

**మనమయ సంఘం ఆధ్వర్యంలో....**

బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలు మనమయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు చల్లూరి రఘు చారి, శ్రీనివాస్, కోరపల్లి చారి, నరసింహ చారి, రాజు, లింగమూర్తి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సూర్య, హుజురాబాద్**

ఈనెల18వ తేదీ శనివారం రోజున హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని హుజురాబాద్ ట్రాన్స్ కో టౌన్ ఏఈ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం 8 నుండి 11 గంటల వరకు హుజురాబాద్ పట్టణం బోర్నపల్లి, కొత్తపల్లి, తుమ్మనపల్లి ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## రంగ రంగ వైభవంగా గురు పూజ మహెూత్సవం

**సూర్య, చొప్పదండి**



శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 331 ఆరాధన గురు పూజ మహెూత్సవము శుక్రవారం రంగ రంగ వైభవంగా జరిగింది. వైశాఖ శుద్ధ దశమి పురస్కరించుకొని ఉదయం 7:30 గంటలకు పంచ అమృతాలతో అభిషేకము, ఉదయం 8:30 గంటలకు శ్రీ గోవిందమాంబ సమేత మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 9 45 నిమిషాల నుండి హెూమాలు,మధ్యాహ్నం గం.12.30 నిమిషాల నుండి అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ ఆరాధన గురు పూజ మహెూత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామికి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మం గారి గుడి నిర్వహణ కమిటీ, విశ్వ బ్రాహ్మణ కుల బాంధవులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల జీతాల విడుదలకు వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ హామి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సందర్శనకు శుక్రవారం రోజున వచ్చిన వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్వి కర్ణన్ కి జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెండు నెలల పెండింగ్ వేతనాలు మార్చ్ , ఏప్రిల్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ ఏఐటియుసి ట్రేడ్ యూనియన్ నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్.బీ.ఎస్. కె డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ గుండా రవీందర్ ఏడు నెలల పి.ఆర్.సి ఏరియర్స్ ఇవ్వాలని మరో వినతిపత్రం కూడా అందజేశారు. కమిషనర్ ఆర్వి కర్ణన్ ఈ విషయంలో సానుకూలంగా స్పందించి వారితో మాట్లాడారు. సమస్యను సాధ్యమైనంత త్వరలో పరిష్కరించడానికి కృషి చేస్తామని, జీతాల చెల్లింపులకు తగిన చర్యలు తీసుకుంటామని ఉద్యోగులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్. బి.ఎస్.కే. డాక్టర్స్ అసోసియేషన్ కోశాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్, మేనేజర్ మెరుగు అనిల్ కుమార్ , ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ఎగ్జిట్ కమిటీ మెంబర్ నురా సంపత్ కుమార్ , సైకాలజిస్ట్ ప్రశాంత్ ఫిజియోథెరపిస్ట్ పవన్ పాల్గొన్నారు.

## మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూలి పని చేసుకునే గుడిసె ప్రాంతాల్లో నివసించే వారికి అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. చెట్ల రాములు వారి యొక్క జ్ఞాపకార్థం వారి యొక్క కుటుంబ సభ్యులు చెట్ల కిషోర్ చెట్ల లక్ష్మీ వారు అన్న ప్రసాద వితరణ సుమారు 150 మందికి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్, రూప, హనురూపు తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఐజేయూ నూతన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిని సన్మానించిన ఇంగిలే రామారావు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రంలో బుధవారం జరిగిన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సమావేశంలో ఇల్లందకుంట (ఐ జే యూ ) ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా జక్కే బాలరాజు గౌడ్ , ప్రధాన కార్యదర్శి గా ఇంగిలే ప్రభాకర్ లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్లు తినిపించి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రానున్న రోజులలో మరెన్నో పదవులు అధిరోహించి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ అలాగే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషర్ మెన్ చైర్మన్ బండి మల్లేష్, గొడిశాల పరమేష్ , ఉప్పుల అమరేందర్ రెడ్డి ఎండి సలీం విజయ్, యుగంధర్ పాల్గొన్నారు.

## బిబిఏ కోర్స్‌లో అడ్మిషన్లు ప్రారంభం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరంలో బిబిఏ కోర్సులో అడ్మిషన్లు ప్రారంభిస్తున్నట్లు డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్ లో సైన్స్, కామర్స్, ఆర్ట్స్ కోర్సు లో ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని కోరారు. విద్యార్థులు దోస్త్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని బిబిఏ కోర్సులో చేరవచ్చని అన్నారు.

## గుండెపోటుతో రంగస్థలం నటుడు శ్రీనివాస్ రెడ్డి మృతి

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లె గ్రామానికి చెందిన రంగస్థల నటుడు, సీనియర్ కళాకారుడు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి (68) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శ్రీనివాస్ రెడ్డి పౌరాణిక పాత్రలు వేయడమే కాకుండా శివరామకృష్ణ భజన మండలి స్థాపించి ఎంతో మంది కళాకారులను తయారు చేశారు. హైదరాబాద్ లో నటరాజ కళాకారుల సంక్షేమ సంఘం స్థాపించి దానికి అధ్యక్షునిగా కూడా పనిచేశారు. అక్షర ఉజ్వల, అక్షరాస్యత నిర్మూలన, మూఢ నమ్మకాల నిర్మూలన కోసం ఆయన ఎన్నో రకాల నాటకాలు వేశారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఆయన మృతి పట్ల గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, రంగస్థల కళాకారులు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.



సూర్య

www.suryaa.com

జగిత్యాల

శనివారం 18 మే 2024




# బిపిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతక వ్యాదులు

**సూర్య జగిత్యాల**

రక్తపోటును నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతక వ్యాధులకు గురవుతారని హైదరాబాద్ కు చెందిన ప్రముఖ డాక్టర్ మల్లేశం అన్నారు. శుక్రవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో "ప్రపంచ రక్తపోటు దినం" అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తపోటు పెరగడానికి కారణాలు,నియంత్రణకు మార్గాలు,రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ మల్లేశం మాట్లాడుతూ వరల్డ్ హైపర్ టెన్షన్ లీగ్ చొరవతో2005 లో ప్రారంభమై ప్రతి ఏటా మే 17 రోజున ప్రపంచ రక్తపోటు దినం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. రక్తపోటుకు కారణాలుగా పొగాకు ఉత్పత్తుల వాడకం,మధుమేహం ఉండడం,కొలెస్ట్రాల్ అధికమవడం,స్థూల కాయం,ఉప్పు అధిక



వినియోగం,ఆల్కహాల్ సేవనం,అధిక మానసిక ఒత్తిడి,అనువంశిక కారణాలు లాంటివన్నారు. బిపిని నియంత్రణకు ఆకు కూరలు,పాలు, పెరుగు, ఓట్ మీల్, అరటి పండ్లు, చేపలు, గోధుమలు, టమాట, జొన్నలు, గ్రీన్ పీస్, ఉల్లి, బొప్పాయి పండు, ఉసిరి, మజ్జిగలను, ఓట్స్ లాంటి ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ఉప్పు,జంక్ ఫుడ్,చక్కర,కొవ్వులను పూర్తిగా తగ్గించాలన్నారు. పొగాకు, ఆల్కహాల్,ఉప్పు వాడకాలను కూడా పూర్తిగా తగ్గించాలన్నారు. వ్యాయామం, నడక,యోగ ,ధ్యానం,6,7 గంటల మధ్య నిద్ర ఉండాలన్నారు.లిఫ్ట్ కు బదులు మెట్ల మార్గాన్ని ఆశ్రయించాలన్నారు.ఇంటి భోజనంను మాత్రమే తీసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం ,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,పి.హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్, కోశాధికారి వెలముల ప్రకాష్ రావు, సంయుక్త కార్యదర్శి బొబ్బాటి కరుణ, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఆశోక్ రావు,సత్యనారాయణ, రాజ్ గోపాల్ చారి, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది పి.సతీశ్ రాజ్, కోశాధికారి సింగం గంగాధర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం ,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, రాయికల్ అధ్యక్షుడు సాయన్న,మెట్ పల్లి అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి, కథలాపూర్ అధ్యక్షుడు బాపు రెడ్డి,సారంగపూర్ అధ్యక్షుడు కాలగిరి గంగ రెడ్డి,మేడిపల్లి కార్యదర్శి ఎం.డి.బురాణొద్దీన్, జిల్లా, డివిజన్, మండల,గ్రామాల సీనియర్ సిటిజెన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వాల్మీకి ఆవాసంలో విద్యార్థుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలో సేవాభారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసములో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వాల్మీకి ఆవాస అధ్యక్ష, కార్యదర్శులు జిడిగే పురుషోత్తం, నందేల్లి మదన్ మోహన్ రావు లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులు లేకుండా లేదా ఒక్కరు మాత్రమే ఉన్న పేదకుటుంబంలో పుట్టి, చదువు పట్ల ఆసక్తి ఉండి, చదువు అందుబాటులో లేని కుటుంబాలకు చెందిన విద్యార్థులు అర్హులు. పూర్వ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రాజన్నసిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల జిల్లాల నుంచి 2వ తరగతి నుండి 6వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆవాసములో సీట్ల కొరకు ఈ నెల 31 తేదీలోగా వాల్మీకి ఆవాస కార్యాలయం జగిత్యాల లో దరఖాస్తులు పూర్తిచేసి అందజేయాలన్నారు. అలాగే విద్యార్థి కుటుంబీకులు అనగా తల్లిదండ్రులు లేదా నానమ్మ, అమ్మమ్మ వాళ్ళ జగిత్యాల లోకల్ గా ఉంటే అప్లై చేసుకోవటానికి అర్హులు కాదు. జూన్ 1 తేదీ న విద్యార్థుల ఎంపిక చేస్తారని తెలిపారు. వివరాల కొరకు 9494431893,9989248893 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని వినతి...

**సూర్య మెట్‌పల్లి:-**

మండలంలోని వెల్లుల్ల అనుబంధ గ్రామం రామచంద్రంపేటలో ప్రభుత్వ రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని మాజీ జెడ్పీటిసి ఆకుల లింగ రెడ్డి ఆధ్వర్యంలో ఆ గ్రామ యువకులు శుక్రవారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాల యంలో తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. రామచంద్రం పేటలో రేషన్ దుకాణం లేకపోవడంతో రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి రేషన్ తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని దీనివలన వృద్ధులకు ఇబ్బందిగా ఉన్నదని రేషన్ దుకాణం ఏర్పాటు చేసి ఇబ్బందులను తొలగించాలని యువకులు వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు మునుగురి రాజశేఖర్ , రెబ్బస్సు రంజిత్, లింగంపల్లి అనిల్, బాణాల గణేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## కనుమరుగవుతున్న విశ్వబ్రాహ్మణ కళాకారుల కుటుంబాలు...

**సూర్య కోరుట్ల టౌన్**

చేతివృత్తులతో, జీవనం కొనసాగిస్తున్న విశ్వ బ్రాహ్మణ ఉపకులాలు కమ్మరి, వడ్రంగి, స్వర్ణకారులు,కంచరి, కాశి,కుటుంబాల జీవన మనుగడ అస్తవ్యస్తముగా ఉందని, వృత్తిని నమ్ముకున్న యువ కళాకారుడు కత్తిరాజ్ శంకర్ ఆవేదన వ్యక్తం చేశాడు.ఆయన మాట్లాడుతూ ఈ పోటీ యాంత్రిక పద్ధతులతో కుల వృత్తులకు ప్రాధాన్యం తగ్గి చేసేందుకు పనులు లేక ఆధునిక ప్రపంచంలో రెడీమేడ్ వస్తువుల తయారీ అధికామవడంతో చేతివృత్తుల మీద ఆధారపడి జీవిస్తున్న విషగురువుగా పరిఢవిల్లిన విశ్వకర్మల జీవితాలు బుగ్గిపాలు అవుతున్నాయని, కత్తి మీద సాములా వారి మనుగడ సాగుతోందని అన్నారు. ఈ వృత్తులనే నమ్ముకున్న సోదరులు అసువులు బాసారని, కోరుట్ల పట్టణంలో గత రెండు మూడు నెలల వ్యవధిలో ఇద్దరు ఆత్మహత్యలకు దారి తీయడం చాలా బాధాకరమని వారి కుటుంబాలు రోడ్డున పడకుండా ఆదుకోవాలని అలాంటి బలవన్మరణాలు పొందిన కుటుంబాలను ఆదుకోవాలని,ఇలాంటి సంఘటనలో ముందు ముందు జరగకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని విశ్వబ్రాహ్మణుల జీవితాలు నాశనం కాకుండా వారి కుటుంబాలలో వెలుగులు నింపాలని సాటి విశ్వబ్రాహ్మణునిగా కతిరాజ్ శంకర్ ప్రభుత్వాన్ని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీపీ..

**సూర్య ఇబ్రహీంపట్నం**

మండలంలోని పలు గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఎంపీపీ జాజాల భీమేశ్వరి పరిశీలించారు. గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించి , ధాన్యాన్ని తొందరగా తూకం వేసి మిల్లులకు తరలించాలని, రైతులకు టార్పాలిన్ లు అందజేయాలని తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.



## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో 2024-25 విద్యా సంవత్సరా నికి గాను ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె రాజ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1 వ తరగతి విద్యార్థులకు 75 సీట్లు, 5 వ తరగతి విద్యార్థులకు 76 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. 1 వ తరగతి విద్యార్థులకు హాస్టల్ వసతి ఉండదని వివరించారు. జగిత్యాల జిల్లాకు చెందిన వారై ఉండి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ 1,50,000, పట్టణ ప్రాంతాల వారికి రూ 2,00,000 ఆధాయం ఉన్నవారు అర్హులన్నారు. ధరఖాస్తులు ఈ నెల 18 నుండి జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయ భవన సముధాయం లోని రూం నంబర్ 127 లో గల షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో పొందాలన్నారు. ధరఖాస్తులు సమర్పించుటకు చివరి తేదీ జూన్ 7 అని, జూన్ 11 న లాటరీ ద్వారా విద్యార్థుల ఎంపిక ఉంటుందన్నారు. వివరాలకు సెల్ నంబర్ 6302882400 కు సంప్రదించాలన్నారు.



## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి

**- ఎం ఈ ఓ ఆనందరావు**

**సూర్య - కథలాపూర్**

నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని ఎం ఈ ఓ ఆనందరావు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బడి బాట కార్యక్రమంలో భాగంగా కథలాపూర్ కాంప్లెక్స్ లోని పాఠశాల ల ఉపాధ్యాయులతో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలోనే చేర్పించాలని, తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పుస్తకాలు, యూనిఫాం, స్కాలర్ షిప్, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. విద్యార్థులు పాఠశాలలో చేరికపై పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు మామిడిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, అల్లె పరమేశ్వర్, సొడాల విష్ణు, పులికాంత శశిధర్, కృష్ణారావు, ధరందీప్, రాజశేఖర్, జగన్,వెంకటేశం,వేణుగోపాల్, మహేందర్, నజీర్, రాజేష్, ధన లక్ష్మి, భారతి, స్వప్న, సి ఆర్ పి లు రాజేందర్, గణేష్ తదితరులు ఉన్నారు.

## బస్సును ఢీకొన్న లారీ

**- ప్రయాణికులకు స్వల్ప గాయాలు**

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండలంలోని శుక్రవారం కొత్తపేట శివారులో హైవే రోడ్డు పై కరీంనగర్ నుండి మంచిర్యాల్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ను వెనకాల ఆటో తప్పించబోయి బస్సు వెనుక వైపునలారీ ఢీ కొట్టింది , ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయని స్థానికులు , కండక్టర్ తెలిపారు, ఈ ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## శాశ్వత మంచినీటి పరిష్కారం కోసం

# నూతన బావి, పైపులైను పనులు ప్రారంభం

### - కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జహెద్ పాషా

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

గ్రామ ప్రజల శాశ్వత మంచినీటి పరిష్కారం కోసం నూతన బావి, పైపు లైన్ల పనులను ప్రారంభించినట్టు కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ జాహెద్ పాషా అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ ప్రజల దాహార్తిని దృష్టిలో ఉంచుకొని హుస్సేన్ మియా వాగులో నూతన బావితోపాటు పైప్ లైన్ పనులను శుక్రవారం ప్రారంభించినట్లు గంగారం



గ్రామ ప్రత్యేక అధికారి తాహసిల్దార్ జాహెద్ పాషా అన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం నిర్మాణం చేసిన మంచినీటి పైపులైన్లు దెబ్బతింటున్నాయని, అదేవిధంగా మంచినీటి బావి సమృద్ధిగా లేకపోవడంతో కొంత ప్రజలకు ఇబ్బంది ఏర్పడుతుందన్నారు. %శ్రీ%ప్రజలకు మంచినీటి సమస్య ఉందని పలువురు గ్రామస్తులు నా దృష్టికి తీసుకు వచ్చారన్నారు. గతంలో ఉన్నటువంటి పైపులైన్లు హుస్సేన్ మియా వాగు పొంగిపొర్లడంతో పైపులు కొట్టుకుపోయాయని దీనికి శాశ్వత పరిష్కారంగా వాగు నుండి మంచి నీటి బోరు బావి వరకు పైపుల ద్వారా బావిలోకి నీరు వచ్చే విధంగా శాశ్వత పరిష్కారం చేస్తున్నామని తాహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ తో పాటు మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణ రెడ్డి, గ్రామ కార్యదర్శి మామిడి రమేష్, కారోబార్ విట్టం సంపత్, పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను సన్మానించిన టీఎన్జీవోలు

**సూర్య-పెద్దపల్లి టౌన్**



జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ముజామిల్ ఖాన్ మర్యాదపూర్వకంగా ఉద్యోగుల జేఏసీ టీ ఎన్జీవోస్ యూనియన్ కలిసి పార్లమెంటు ఎన్నికలను సజావుగా నిర్వహించినందుకు కలెక్టర్ ను సన్మానించారు. ఎలక్షన్ విధుల్లో భాగంగా ఉద్యోగులకు సంబంధించిన అన్ని మౌలిక వసతులు దగ్గరుండి పర్యవేక్షిం్గచినారని, ప్రజలకు కూడా ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిపించడం జరిగిందని ఉద్యోగులందరూ ఉత్సాహంగా ఎలక్షన్ విధుల్లో పాల్గొన్న ఉద్యోగులను కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఎలక్షన్ విధుల్లో పాల్గొన్న ఉద్యోగులందరికీ ఒక నెల వేతనాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో అధ్యక్షులు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్, ఉపాధ్యక్షులు కొమురయ్య, ఆర్గనైజ్ సెక్రెటరీ మహేందర్ రెడ్డి, రూరల్ అధ్యక్షుడు సురేష్, అర్బన్ కార్యదర్శి ప్రవీణ్ , జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, రాజేష్ కార్యవర్గ సభ్యులు రత్నం తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతపై అవగాహన

**సూర్య-పెద్దపల్లి టౌన్**



వివేకానంద ఇన్స్టిట్యూషన్ ఆఫ్ కంప్యూటర్స్ కోచింగ్ సెంటర్ లోనీ విద్యార్థులకు మహిళా సాధికారత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా సాధికారత ఫైనాన్షియల్ లిట్రసి సేరు సంధ్య హాజరు అయ్యారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరికిఅవగాహన కలిగి ఉండాలని, మహిళ సాధికారత సాధించడం ప్రతి ఒక్కరి భాధ్యతని,అందుకు ప్రతి ఒక్క మహిళ తమ వంతు కృషి చేయాలని అన్నారు. మహిళా చట్టాలు,అదేవిధంగా మహిళల పైన జరుగుతున్న అన్యాయాలు,బాలికల చదువు,మహిళా సాధికారిత పెంపొందించే అంశంపై ఆమె మహిళలకు వివరించారు.ఆర్థిక అక్షరాస్యతోనే చైతన్యం కలుగుతుందని,వ్యక్తిగత ఆర్థిక నిర్వహణ, బడ్జెట్,పెట్టుబడి వంటి ఆర్థిక నైపుణ్యాలను అర్థం చేసుకొనీ,సమర్థవంతంగా ఉపయోగించుకోవలని సూచించారు.ఈ కార్యక్రమంలో బాగంగా వ్యవస్థాపకులు శ్రీ గన్నబోయిన నరసింహం, ట్రేట్కనర్ పులి శ్రీకాంత్, ల్యాబ్ ఇన్చార్జి పి.వెన్నెల,మహిళలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పంచాయతీ రికార్డులను , వైకుంఠ ధామం, డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎల్పి వో మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించా లని, ట్రాక్టర్ ద్వారా ఇంటింటికి తిరిగి చెత్త సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని అన్నారు. ఆయన వెంట,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఉన్నారు.

## ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సమ్మెలో పాల్గొనకండి

### -ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర రావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి భూ నిర్వాసితుల వాహన యజమానులు తమ సమస్యలు పరిష్కరించని యెడల వారి అసోసియేషన్ ఈ నెల 20వ తేదీ నుండి సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో రామగుండం-3 మరియు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సింగరేణి యాజమాన్యం స్థానిక అద్దె వాహన యజమానులతో శుక్రవారం జి.ఎం.కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకర రావు మాట్లాడుతూ లోక్ సభ, గ్రాడ్యుయేట్ ఎం.ఎల్.సి. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాహన యజమానులు సమ్మెలో పాల్గొనడం చట్ట వ్యతిరేకమని, కావున సమ్మెలో పాల్గొనకూడదని తెలియజేశారు. దీనికి అద్దె వాహన యజమానులు సహకరించి యధావిధిగా వాహనాలు నడపాలని కోరారు.ఈ సమావేశంలో ఎస్ఓటు జిఎంలు జి. రఘుపతి, బి. సత్యనారాయణ, ఫైనాన్స్ ఏజీఎం పి. శ్రీనివాసులు, ప్రాజెక్ట్ అధికారులు ఎన్. రాధాకృష్ణ, కె. రాజేందర్, ఎన్. రమేష్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి వివిధ గనుల విభాగాల అధిపతులు, అద్దె వాహన యజమానులు అవినాష్ , ప్రసాద్, రోడ్డ శ్రీనివాస్, గుర్రం సదానందం, జి. శ్రీనివాస్, సత్యం, జీ. కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో ప్రవేశాలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జూన్ 7 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం తెలిపారు. 2024-25 సంవత్సరానికి పెద్దపల్లి జిల్లాలో గల బెస్ట్ అవైలబుల్ స్కూల్స్( రెసిడెన్షియల్ నాన్ రెసిడెన్షియల్) క్రింద పాఠశాలల్లో ఒకటవ తరగతి (నాన్ రెసిడెన్షియల్) లో (70) సీట్లు, 5వ, తరగతి ( రెసిడెన్షియల్) లో (73) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ప్రవేశ దరఖాస్తు గడువు జూన్ 7 తో ముగుస్తుందని, ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకొని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. లాటరీ పద్ధతిన, రిజర్వేషన్ ప్రకారం విద్యార్థులకు సీట్ల కేటాయింపు ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. దరఖాస్తు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం, సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రూమ్ నెం.232 లో లభిస్తుందని, దరఖాస్తులను తగు ధృవీకరణ పత్రాలతో కులం, ఆదాయం, నివాసం, రేషన్ కార్డ్, జనన తేదీ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్ పత్రాలతో జూన్ 7 సాయంత్రం 5 గంటల లోపు కార్యాలయం లో సమర్పించాలని కలెక్టర్ సూచించారు.జూన్ 11న లాటరీ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయబడుతుందని, 2018 జూన్ 1వ తేది నుండి 2019 మే 31 తేది మధ్య జన్మించినవారు వారు మాత్రమే అర్హులు అని, ఒక కుటుంబం నుండి ఒకరికి మాత్రమే ప్రవేశ అర్హత ఉంటుందని, మిగిలిన వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయము, పెద్దపల్లి నందు ఫోన్ నెంబర్ 9010136407, 9908261045 నందు సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## రైతులకు అండగా ఉంటాం ఎమ్మెల్యే విజ్జన్న

**సూర్య ఓదెల**



ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో శుక్రవారం రోజు స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఐకెపి పిఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్నిపరిశీలించారు. గురువారం రాత్రి కురిసిన అకాల వర్షంతో తడిసిన వరి ధాన్యాన్ని మ్యచర్ చూసి మద్దతు ధరతో పాటుగా, ఎలాంటి కట్టింగ్ లేకుండా కొనుగోలు చేయాలని, అలాగే లారీల కొరత లేకుండా చూడాలని, ధాన్యం తరలింపులో ఆలస్యం లేకుండా వారం రోజుల్లో పూర్తిస్థాయి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దని రైతులకు అండగా ఉంటా మని ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపు నారాయణరెడ్డి ,ఢిల్లీ శంకర్, బైరి రవి, పర్శ రమేష్ , శంకర్ , కుంచం మల్లయ్య, చందు, సి ఏ లు స్వప్న, పద్మ, రజిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మే 24 నుంచి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుండి జూన్ 3 వరకు జరుగుతాయని, వీటి నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, ప్రశాంత వాతావరణంలో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు విజయవంతంగా నిర్వహిం చాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో మొత్తం 16 సెంటర్లలో ఉదయం, సాయంత్రం పరీక్షలు జరుగుతాయని, ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2-30 గంటల నుండి సాయంత్రం 5-30 గంటల వరకు పరీక్షలు జరుగనున్నట్లు తెలిపారు.ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 3196 మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు 2314 మొత్తం 5510 మంది విద్యార్థులు హాజరవుతారని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించుటకు జిల్లా పరీక్షల కమిటీ ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి , జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్, డీఈ టిఎస్ఎన్పిడిసిఎల్ రవి, సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు

# త్వరితగతిన ధాన్యం తరలించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ : ఖీమ్యా నాయక్**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ మండలంలోని మర్రిపల్లి రైస్ మిల్లు ను శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తడిసిన ధాన్యాన్ని,రిజిస్టర్లు పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని జాగ్రత్తగా తడవకుండా కింద,పైన టార్పాలిన్ కప్పాలని నిర్వాహకులకు సూచించారు. లారీల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని,ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్, తహసీల్దార్లు,అధికారులు,ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన ఎన్నారైలు

**సూర్య చందుర్తి**



విదేశీ పర్యటనలో భాగంగా దుబాయ్ వెళ్లిన వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసకు దుబాయ్ విమానాశ్రయంలో చందుర్తి మండలానికి చెందిన ఎన్నారైలు పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయనకు ప్రభాస్ భారతీయులు ఘన స్వాగతంతో ఘనంగా సన్మానిం చారని చందుర్తి మండల కేంద్రానికి చెందిన ఎన్ఆర్ఐ మోతే బాబు శరవాణి ద్వారా మీడియాకు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు చందుర్తి మండల ఎన్నారైలు ప్రభాస్ భారతీయులు ఉన్నారు.

## అనుపురంలో ధర్నా నిర్వహించిన రైతులు

**- ధర్నా విరమించిన పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : వీరప్రసాద్**

**సూర్య టౌన్, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ అర్బన్ మండలం అనుపురం ప్రధాన రహదారిపై త్వరగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని రైతులు ధర్నా చేపట్టారు. రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం తడిసి ముద్దయిందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. మ్యాచర్ వచ్చి 15 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ లారీలు రావట్లేదని, వెంటనే సంబంధిత అధికారులు లారీలను రప్పించాలని రైతులు కోరారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ రైతులతో మాట్లాడుతూ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్తామడంతో ధర్నా విరమించుకున్నారు. అనంతరం అనుపురం వద్ద కొనుగోలు కేంద్రాన్ని డిసిఓ పరిశీలించి, పది రోజుల్లో ధాన్యాన్ని పూర్తిగా తరలిస్తామని రైతులకు హామీ ఇచ్చారు.

## ఔదార్యాన్ని చాటుకున్న చారిటబుల్ ట్రస్ట్

**- భాధితునికి రూ.12,427 ఆర్థికసాయం అందజేత**

**సూర్య టౌన్, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ మండలం మారుపాక గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన అవదూత గంగయ్యకు ఆక్సిడెంటు జరిగి కాలు,చేయి,విరిగి లివరులో క్రాక్ (వగులు) రావడంతో కరీంనగర్ లోని శశికాంత్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఆపరేషన్ కొరకు సుమారు రూ.3 -4 లక్షలు ఖర్చు అవుతాయని, ఆపరేషన్ గురించి డబ్బులు సమకూర్చుకోవాలని వైద్యులు తెలపడంతో నిరుపేద కుటుంబానికి చెందిన గంగయ్య కుటుంబ సభ్యులు పట్టణంలోని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను సంప్రదించగా " చేయి చేయి కలుపుదాం...! ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడదాం..!! అనే నినాదంతో దాతల ద్వారా,ట్రస్ట్ సభ్యుల ద్వారా సేకరించిన రూ.12,427 విలువగల చెక్కును శుక్రవారం భాధితునికి ట్రస్ట్ సభ్యులు అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా బాధితుడు, ఆయన కుటుంబ సభ్యులు ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, తాళ్లపల్లి ప్రశాంత్,మహమ్మద్ అబ్దుల్ రఫీక్,పాత సంతోష్, గుమ్మడి కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## పిడుగులతో కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్సై పృథ్వీధర్ గౌడ్..**

**సూర్య బోయినపల్లి**



జిల్లాలో ఉరుములు, పిడుగులతో కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వర్షం పడుతున్న సమయంలో ఎవరు కూడా చెట్ల కిందకు,బయటకు వెళ్లవద్దని చెట్ల మీద పిడుగులు పడే అవకాశం ఎక్కువ ఉంటుందని బోయిన్పల్లి ఎస్సై డి. పృథ్వీధర్ గౌడ్ అన్నారు. గురువారం రోజున అకస్మాత్తుగా పిడుగులు పడడంతో జిల్లాలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారని,వర్షాలు కురుస్తున్న సమయంలో ఎవరు కూడా బయటకు వెళ్లవద్దని ఈదురు గాలులకు విద్యుత్ తీగలు కూడా తెగి మీదపడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు.అంతేకాక వర్షాల దృష్ట్యా వాగులు, చెరువులు కుంటలు నిండుకుండ లాగా ఉంటాయి కావున చెరువులు, కుంటలు వద్దకు పిల్లలు,యువత ఎవరూ వెళ్ళొద్దన్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సహాయం కోసం కు డయల్100 సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

## గురుకుల కళాశాలలో ప్రవేశాలు

**సూర్య తంగళ్ళపల్లి**

2024 25 విద్యా సంవత్సరానికి గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో బాలికల సిరిసిల్ల,మానాల,మంథని ఎంపీసీ,బైపీసీ,ఏఅండ్ టి గ్రూపులలో సీట్లకు గిరిజన,గిరిజనేతరుల విద్యార్థినిలకు కౌన్సిలింగ్ కొరకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రాంతీయ సమన్వయ అధికారి డి ఎస్.వెంకన్న తెలిపారు.సిరిసిల్ల ఇందిరమ్మ కాలనీ తంగళ్ళపల్లి లోని గిరిజన కళాశాలలో ఈనెల 25వ తేదీన కౌన్సిలింగ్ కోసం పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినిలు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు.సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 63 00794868,9573202776

## ఆపరేటర్ల ప్రమోషన్ల విషయంలో ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్ జి త్రీ డివిజన్లో పనిచేసే ఆపరేటర్ల ప్రమోషన్ల విషయంలో ఎటువంటి ఆటంకాలు చూడాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు ని కోరారు. ఆపరేటర్ల ప్రమోషన్ల విషయంలో ఎటువంటి ఆటంకం కలగకుండా వారి వారి ఎఫెక్ట్ డేట్ ల ఆధారంగా గ్రేడ్ ఇవ్వాలని, 121వ బ్యాచ్ నుండి 136వ బ్యాచ్ వరకు ఉన్నటువంటి ఆపరేటర్ల సమస్యపై మెమోరండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు , సెంట్రల్ సెక్రెటరీ జూపాక రామచందర్ , ఆర్ జి త్రీ బ్రాంచ్ సెక్రటరీ ఎంఆర్సి రెడ్డి , ఓసిపి వన్ ఫిట్ సెక్రెటరీ డి టి రావు , ఏఎల్పి ఫిట్ సెక్రటరీ గంగాధర్, ఓసిపి-2 ఫిట్ సెక్రటరీ, ఆపరేటర్లందరూ పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్‌కు ఘన స్వాగతం పలికిన ఎన్నారైలు

**- అందరినీ ఆత్మీయంగా పలుకరించిన ప్రభుత్వ విప్**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుక్రవారంవిదేశీ పర్యటనలో భాగంగా దుబాయ్ కి చేరుకున్నారు.ఈ నేపథ్యంలో దుబాయి అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రవాస భారతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రవాస భారతీయులు పుష్పగుచ్చాలను అందజేసి, ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందరినీ ఆత్మీయంగా పలుకరించి,యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- చందుర్తి ఎస్సై శ్రీకాంత్**

**సూర్య చందుర్తి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉరుములు పిడుగులతో కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్షం పడుతున్న సమయంలో ఎవరు కూడా చెట్ల కిందకు బయటకు వెళ్లవద్దని చెట్ల మీద పిడుగులు పడే అవకాశం ఎక్కువ ఉంటుందని చందుర్తి మండల ఎస్సై శ్రీకాంత్ శుక్రవారం పాత్రకేయుల సమావేశంలో అన్నారుగత రెండు రోజుల అకస్మాత్తుగా పిడుగులు పడడంతో జిల్లాలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారనివర్షాలు కురుస్తున్న సమయంలో ఎవరు కూడా బయటకు వెళ్లవద్దని ఈదురు గాలులకు విద్యుత్ తీగలు కూడా తెగి మీదపడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారుఅంతేకాక వర్షాల దృష్ట్యా వాగులు, చెరువులు కుంటలు నిండుకుండ లాగా ఉంటాయి కావున చెరువులుకుంటలు వద్దకు పిల్లలుయువత ఎవరూ వెళ్ళొద్దన్నారుప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సహాయం కోసం కు డయల్100 సమాచారం ఇవ్వాలని అయన అన్నారు

## రైతులెవరూ అధైర్య పడవద్దు

**- ప్యాక్స్ చైర్మన్ : సల్మాన్ రెడ్డి**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలం,అనుపురం గ్రామంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని ప్యాక్స్ చైర్మన్ సల్మాన్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కొనసాగుతుందని,రైతులెవరూ అధైర్య పడవద్దని అన్నారు.ఇప్పటికే ప్యాక్స్ పరిధిలో దాదాపు కొనుగోలు పూర్తయిందని, ఇప్పుడు కొనుగోలు ప్రక్రియ చివరి దశలో ఉందన్నారు.ఇప్పటివరకు సుమారుగా 25 లారీలపైనే ధాన్యం బస్తాలు వెళ్లాయని, కొందరు వ్యక్తులు కావాలని ధాన్యం కొనుగోలు పై రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని కూడా చివరి గింజ వరకు కొనడం జరుగుతుందన్నారు. ప్రతిపక్షాలు కొనుగోలు విషయాల్లో రాజకీయాలు చేస్తున్నారని,అవసర రాజకీయాలు చేయడం మానుకోవాలని ప్యాక్స్ చైర్మన్ సల్మాన్ రెడ్డి వెల్లడించారు.ఈ పరిశీలనలో డిసిఓ బుద్ధ నాయక్,తదితరులు ఉన్నారు.

## వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని ప్రజలు వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని కోనరావుపేట ఎస్సై దువ్వాల ఆంజనేయులు అన్నారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..ఉరుములు, పిడుగులతో కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వర్షం పడుతున్న సమయంలో ఎవరు కూడా చెట్ల కిందకు,బయటకు వెళ్లవద్దని,చెట్ల మీద పిడుగులు పడే అవకాశం ఎక్కువ ఉంటుందని ఆయన అన్నారు. జిల్లాలో గురువారం రోజున అకాల వర్షంతో పాటు పిడుగులు పడడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారని,వర్షాలు కురుస్తున్న సమయంలో ఎవరు కూడా బయటకు వెళ్లవద్దని,ఈదురు గాలులకు విద్యుత్ తీగలు కూడా తెగి మీదపడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు.అలాగే వర్షాలతో వాగులు, చెరువులు కుంటలు నిండుకుండా ఉన్నందున,చెరువులు, కుంటలు వద్దకు పిల్లలు,యువత ఎవరూ వెళ్ళొద్దన్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉంటూ,తక్షణ సహాయం కోసం డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# లక్ష్యం కోసం నిరంతరం కృషి చేయాలి

## - కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి
## - అమర్ నగర్ సమ్మర్ క్యాంప్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. పట్టణంలోని అమర్ నగర్ లో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ను పరిశీలించి, వేసవి సెలవుల్లో ఆట, పాటలతోపాటు చదువు నేర్చుకోవాలనే ఉద్దేశ్యంతో సమ్మర్ క్యాంపులను నిర్వహిస్తున్నామని వీటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. సమ్మర్ క్యాంపులోని విద్యార్థులతో ముచ్చటిస్తూ పిల్లలు పెద్దయ్యాక ఏం అవ్వాలనుకుంటున్నారు అని ప్రశ్నించారు. డాక్టర్ అవుతానని ఒకరు, పెయింటింగ్ ఆర్టిస్ట్ అవుతా అని ఒకరు, సైన్యంలో చేరుతానని మరోకరు, టీచర్ అవుతానని కొందరు,



ఎయిరోనాటికల్ ఇంజనీర్ అవుతానని మరో విద్యార్థి తమ లక్ష్యాలను జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. చిన్నతనం నుంచే ఇంటి ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకోవాలని, మంచి పౌష్టికాహారాన్ని మాత్రమే తీసుకోవాలని, రోజు కొంత సమయం శారీరక దృఢత్వం కోసం వ్యాయామం, క్రీడలు ఆడటం వంటివి చేయాలని అన్నారు. చిన్నతనం నుంచే పిల్లలు పుస్తక పఠనం అలవర్చుకోవాలని అన్నారు. మనం పెద్ద ఆశయాలను ఏర్పాటు చేసుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని, ఇటీవల కాలంలో భారతదేశ శాస్త్రవేత్తలు చంద్రయాన్ - 3 ను విజయవంతంగా చంద్రుడి పైకి పంపారని, పిల్లలు వీటిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా, వైద్యులుగా, ఐఏఎస్, ఐపిఎస్, దేశ సేవ చేసే విధంగా గొప్ప స్థానాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. సమ్మర్ క్యాంప్ లోని పిల్లలు వారు వేసిన పెయింటింగ్ లను కలెక్టర్ కు చూపించి, వాటిపై కలెక్టర్ ఆటోగ్రాఫ్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సమ్మర్ క్యాంప్ వాలంటీర్ మితేష్ సింగ్, సమ్మర్ క్యాంప్ పిల్లలు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లిలో మహిళ మృతదేహం

## - కేసు నమోదు చేసి, అన్నికోణాల్లో దర్యాప్తు
## - పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : వీర ప్రసాద్

**సూర్య టౌన్, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన నాంపల్లి గ్రామ కమాన్ (గ్రామపంచాయతీ) ముందు శుక్రవారం ఉదయం గుర్తు తెలియని మహిళా మృతదేహం కనిపించిందని స్థానికులు వేములవాడ పట్టణ పోలీసులకు సమాచారం అందించగా,ఘటనా స్థలానికి పట్టణ సీఐ వీరప్రసాద్ తన సిబ్బందితో చేరుకున్నారు. టౌన్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం వేములవాడ రూరల్ మండలం,ఎదురుగట్ల గ్రామానికి చెందిన కవితగా గుర్తించినట్లు,కేసు నమోదు చేసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ వెల్లడించారు.




# పోలీస్ సిబ్బంది పిల్లలకి సమ్మర్ క్యాంపు ప్రారంభం

## - కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపిఎస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని జాన్ విల్సన్ ఓపెన్ ఎయిర్ థియేటర్ నందు పోలీస్ సిబ్బంది పిల్లలకు వేసవి సెలవుల సందర్భంగా సమ్మర్ క్యాంపును శుక్రవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ ప్రారంబించారు. ఈ క్యాంపు రెండు వారాలపాటు కొనసాగుతుందన్నారు. ఈ క్యాంపులో భాగంగా పిల్లలకు డ్రాయింగ్ , పెయింటింగ్ , డాన్స్ , సింగింగ్ , అత్లెటిక్స్ , కరాటే, ఫుట్ బాల్ , క్రికెట్ వంటి వాటిల్లో శిక్షణ ఇప్పించనున్నామన్నారు. దానికి గాను సుశిక్షితులైన టీచర్లను, కోచ్ లను నియమించామన్నారు. పిల్లలకు చదువులతో పాటు ఆటలకు కూడా ప్రాధాన్య తనిచ్చేలా తల్లిదండ్రులు చూసుకోవాలన్నారు. ఆటల వలన మానసికోల్లాసమే కాకుండా శారీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసమూ పెంపొందుతుంద'న్నారు. పిల్లలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్ర'మంలో అడిషనల్ డీసీపీ శాంతి భద్రతలు ఏ లక్ష్మీనారాయణ , రిజర్వు ఇన్స్పెక్టర్లు సురేష్ (అడ్మిన్ ), శ్రీధర్ రెడ్డి (వెల్ఫేర్) లతో పాటు టీచర్లు, కోచ్ లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలును త్వరగా పూర్తి చేయండి

## - అడిషనల్ కలెక్టర్ రాంబాబు

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

రైతులు పండించిన వరి ధాన్యం ను త్వరగా తూకం వేసి మిల్లులకు పంపించాలని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. శుక్రవారం రోజున జగిత్యాల రూరల్,మేడిపల్లి ,మెట్ పల్లి మండల లలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కేంద్రాలకు వచ్చిన వరి పంటను తొందరగా కాంటా వేసి మిల్లులకు తరలించాలని అన్నారు. నిన్న వచ్చిన అకాల వర్షాల వలన పంట నష్టం గురించి తెలుసుకున్నారు మరియు రెండు,మూడు రోజులలో పూర్తి స్థాయి లో కొనుగోలు కేంద్రాలు పూర్తి చేయాలనీ , ఆయా కేంద్రాల నుండి ధాన్యం తరలించాలని అన్నారు. ఎప్పటికప్పుడు ట్యాబ్ రికార్డులలో ఎంట్రీ నమోదు చేయాలని అన్నారు. రానున్న రోజుల్లో వర్ష సూచన ఉన్నదున రైతు లకు టర్పాలిన్ ఇవ్వాలని పంట నష్టం జరగకుండ చూడాలని సూచించారు. ఆయన వెంట డి.టి.సి.ఎస్. వర ప్రసాద్,ఉమాపతి FI శ్రీనివాస్ పలువురు అధికారులు ఉన్నారు.



# గెలిచినా, ఓడినా చరిత్రలో నిలిచిపోతా

## - నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**

నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నిక పద్మవ్యూహమని ,ఇక్కడ గట్టి పోటీ ఉంటుందని తెలిసి కూడా పోటీచేశానని, గెలిస్తే అర్జునుడిని అవుతా ఓడితే అభిమాన్యుడిని అవుతానని నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నిజామాబాద్ నుండి ఓడినా, గెలిచినా చరిత్రలో నిలిచిపోతానని పేర్కొన్నారు. శుక్రవారం జగిత్యాల లోని ఇందిరా భవన్ లో జీవన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ నిజామాబాద్ సిట్టింగ్ ఎంపీ బీజేపీదేనని తెలిసి రాజకీయంగా జన్మనిచ్చిన జగిత్యాల ప్రజలకు సేవచేయలనే తపనతో నిజామాబాద్ నుండి పోటీచేశానని, ఇక్కడ టఫ్ ఉన్నప్పటికీ అందరి ఆశీర్వాదంతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక ప్రణాళికతో రైతులకిచ్చిన హామీని నిలబెట్టేందుకు రెండు లక్షలు మాఫీ చేసి తీరుతామని తెలిపారు. మద్దతు ధరకు అదనంగా రు.500 బోనస్ ఇస్తామని, ధాన్యం తూకంలో కోత లేకుండా సేకరిస్తున్నామని పేర్కొన్నారు. రైతులను విస్మరించిన బీఆర్ఎస్ పార్టీ రైతు దీక్ష చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని జీవన్ రెడ్డి విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని నిలువరించేందుకే బీఆర్ఎస్ బిజెపికి అమ్ముడు పోయిందని ఆరోపించారు. సన్న రకాల సాగు ఖరీఫ్ లోనే చేస్తారన్న విషయం కెసిఆర్ కు తెలుసో



తెలియదోనని ఖరీఫ్ పంట నాటికి రెండు లక్షలు రుణ మాఫీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్మాణాత్మకంగా కార్యాచరణ రూపొందించి, చర్యలు చేపడుతున్నమని రైతులకు అండగా నిల్చెందుకు రైతు భరోసా అమలు చేసినం, ప్రభుత్వం అప్పు తీసుకు వచ్చి అయినా రుణ మాఫీ చేస్తామన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం, బండ శంకర్, దుర్గయ్య, జున్ను రాజేందర్, చిట్ల అంజన్న, జితేందర్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై బీజేపీ రణభేరీ..

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రైతు సమస్యలపై భారతీయ జనతా పార్టీ రణభేరీ మోగించింది. ఒకవైపు 6 గ్యారంటీల అమలుపై వివిధ రూపాల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించిన బీజేపీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా రణభేరీ మోగించింది. అందులో భాగంగా బీజేపీ నేతలంతా తమ తమ ప్రాంతాల్లో వడ్ల కల్లాలను సందర్శించి రైతులకు అండగా నిలవాలని నిర్ణయించింది. ఇప్పటికే అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపిస్తున్న బీజేపీ నాయకత్వం... ప్రకృతి వైపరీత్యాలను అధిగమించి పండించిన వడ్లను కల్లాల వద్దకు తీసుకొచ్చి రోజులు గడుస్తున్నప్పటికీ కొనుగోలు చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీన వైఖరి అవలంబిస్తున్న తీరును కల్లాల సందర్శన ద్వారా ఎండగట్టాలని నిర్ణయించింది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండల కమిటీలు, ఆ పైస్థాయి నేతలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతుల వివరాలను సేకరించేందుకు వడ్ల కల్లాలను సందర్శించాలని కోరారు. తద్వారా పంట నష్టం వివరాలను సేకరించడంతోపాటు తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లను కొనుగోలు చేసేలా ప్రభుత్వం ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. అదే సమయంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇవ్వాలని,



సన్నాలు, దొడ్డు అనే తేడా లేకుండా అన్ని రకాల వడ్లకు బోనస్ ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు అండగా నిలవాలని కోరారు. దీంతోపాటు రైతు భరోసా కింద వచ్చే వానాకాలం సీజన్ నుండి రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12వేలు ఇచ్చేదాకా సర్కార్ పై వివిధ రూపాల్లో నిరసనలు తెలపాలని సూచించారు. రైతులకు ఇచ్చిన హామీలతోపాటు 6 గ్యారంటీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఉదాసీన వైఖరి అవలంబిస్తోందన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలంటే దాదాపు రూ.35 వేల కోట్ల నిధులు అవసరమని ఆ నిధులు రాష్ట్ర ప్రభుత్వం వద్ద లేవని అన్నారు. వీటితోపాటు 6 గ్యారంటీల అమలుకు మరో రూ.లక్ష కోట్ల నిధులు అవసరమవుతాయన్నారు. ఈ నిధులను సమీకరించడంతోపాటు 6 గ్యారంటీల అమలు కోసం విధివిధానాలను రూపొందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. దీనిని కప్పిపుచ్చుకునేందుకు 'స్థానిక సంస్థల' ఎన్నికలను తెరపైకి తీసుకొస్తోందన్నారు. కాంగ్రెస్ సర్కార్ నిర్వాకంవల్ల రాష్ట్ర ప్రజలతోపాటు రైతాంగం తీవ్రమైన సంక్షోభంలో పడిపోయారన్నారు. పండించిన వడ్లను కూడా అమ్ముకోలేని దుస్థితిలో ఉండిపోయారన్నారు. ఈ సంక్షోభ సమయంలో రైతులకు అండగా నిలవడంతోపాటు వడ్లను కొనుగోలు చేసే వరకు, బోనస్ ఇచ్చే వరకు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా శనివారం వడ్ల కల్లాలను సందర్శించాలని ఆదేశించారు. ఆదివారం అన్ని మండల, నియోజకవర్గ కేంద్రాల్లో మీడియా సమావేశాలు నిర్వహించి రైతులు పడుతున్న బాధలను ప్రపంచానికి తెలియజేయాలన్నారు. అలాగే సోమవారం (20) అన్ని మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో తహిసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్లకు రైతు సమస్యలపై వినతి పత్రం అందజేయాలని ఆదేశించారు. అదే విధంగా ఈనెల 21న కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో రైతుల పక్షాన దీక్షలు చేపట్టాలని కోరారు. అయినా ప్రభుత్వం దిగిరాని పక్షంలో బీజేపీ చేపడుతున్న ఆందోళనను మరింత తీవ్రతరం చేసేలా కార్యాచరణ రూపొందించాలని కోరారు.

# పారదర్శకంగా విత్తనాల విక్రయం చేపట్టాలి

- నకిలీ విత్తన దందాపై ఉక్కు పాదం...
- విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రైతులు తప్పనిసరిగా రసీదు పొందాలి
- బీటీ 3 ప్రత్తి రకం విత్తనాలు విక్రయిస్తే చర్యలు..
- కలెక్టర్ ముజామిల్ ఖాన్..



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో పారదర్శకంగా విత్తనాల విక్రయం ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత విత్తన, ఎరువుల డీలర్లకు సూచించారు. రాబోయే వానాకాలం విత్తన విక్రయ ప్రక్రియ, నకిలీ విత్తనాల నిర్మూలన తదితర అంశాలపై జిల్లాలోని విత్తన డీలర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విత్తనాల లేబుల్స్, కలర్ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. లైసెన్స్ ఉన్న షాపుల్లో మాత్రమే విత్తనాలు అమ్మాలని, గ్రామంలో విత్తనాలు విక్రయిస్తే నేరమని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గడువు ముగిసిన విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.సబ్సిడీ ఉన్న విత్తనాలు అర్హులైన వారికి మాత్రమే విక్రయించాలని తెలిపారు. లైసెన్స్ లేని డీలర్లు విత్తనాలు విక్రయించడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు విత్తన షాపు విక్రయదారులు రిజిస్టర్ మెయింటెన్ చేయాలని , వారి లైసెన్స్ రెన్యువల్ దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. విత్తన షాపులో అందుబాటులో ఉన్న విత్తనాల స్టాకు వివరాలను ఎప్పటికప్పుడు నోటీస్ బోర్డ్ పై నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నకిలీ విత్తన దందాపై ఉక్కు పాదం మోపుతామని నకిలీ విత్తనాలను అరికట్టడానికి జిల్లా స్థాయిలో పోలీసు, వ్యవసాయ , విత్తన ధ్రువీకరణ సంస్థల అధికారులతో టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో ఎరువులు విత్తనాల షాప్ ల పై జాయింట్ తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా రసీదు పొందాలని, ఈ అంశాన్ని విస్తృతంగా రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారులు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. బీటి 3 ప్రత్తి రకాల విత్తనాలకు చట్ట బద్ధత లేదని దీని వలన పర్యావరణం, మానవాళి జీవన శైలికి హాని చేకూరుతుందని, కావున ఎవరైనా ఈ విత్తనాలను విక్రయిస్తే వారి పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న పెద్దపల్లి ఏసిపి జి. కృష్ణ మాట్లాడుతూ నాణ్యమైన పంటలను పండించడానికి డీలర్ల పాత్ర ఎంతో ముఖ్యమని , చట్టాలకు భయపడే కాదు రైతుల విషయం లో తప్పు చేస్తే మనస్సాక్షి కూడా హెచ్చరిస్తుందని అన్నారు జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీతో పాటు మండల స్థాయిలో స్టేషన్ హౌస్ ఆఫీసర్స్, మండల వ్యవసాయ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేయనున్నట్టు తెలియచేసారు. ఈ సమావేశంలో ఏసిపి కృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి డి.ఆదిరెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల,డీలర్ లు, వ్యవసాయ శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రక్త పోటును నియంత్రించుకోవడంతో..

# ఎక్కువ కాలం జీవించవచ్చు

**జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్**



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రక్త పోటును నియంత్రించుకోవడంతో ఎక్కువ కాలం జీవించవచ్చని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ అన్నారు.

శుక్రవారం ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా యూపీహెచ్ సి పెద్దపల్లి నుండి కమాన్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె . ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ రక్తపోటు దినోత్సవంను ప్రతి సంవత్సరం 17 మే రోజు రుపుకుంటామని, మొదటి సారిగా ఈ ప్రపంచ రక్తపోటు దినోత్సవమును 17 మే 2005 నాడు నిర్వహించుకున్నామని అన్నారు.30 సంవత్సరాల వయస్సు దాటిన వాళ్లు అందరు రక్తపోటు పరీక్షలను క్రమంగా చేయించుకోవాలని, రక్తపోటు నిర్ధారణ అయినా వారికీ ఎన్.సి.డి కార్యక్రమంలో భాగంగా ఉచితంగా మందులను ప్రభుత్వం అందిస్తుందని, ఒకసారి రక్తపోటు వ్యాధి నిర్ధారణ అయితే జీవితాంతం ఈ మందులను వాడుతూ రక్తపోటును యంత్రణలో ఉంచుకోవాలని అన్నారు."మీ రక్తపోటును ఖచ్చితంగా కొలవండి - నియంత్రించండి , ఎక్కువ కాలం జీవించండి." అనే థీమ్ తో రక్తపోటు దినోత్సవం నిర్వహిస్తున్నామని, రక్తపోటును యంత్రించుకోవడం ద్వారా గుండెపోటుల నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు.

కలెక్టరేట్ కార్యాలయంలోని ద్యోగులందరికీ శుక్రవారం బి.పి. స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించి బి.పి. నిర్ధారణ అయినా వారికి మందులు అందించినట్లు తెలిపారు

బీపీ నిర్ధారణ కార్యక్రమాలు 25 జూన్ 2024 వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో బి.పి. స్క్రీనింగ్ క్యాంపులు అవగాహనా సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, కావున ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలందరూ సద్వినియోగ పర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మెడికో హెల్త్ కేర్‌కి ఎంపికైన శ్రీ చైతన్య డిగ్రీ విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణం మంకమ్మతోటలోని శ్రీ చైతన్య డిగ్రీ, పిజీ కళాశాలలో మెడికో హెల్త్ కేర్ సర్వీస్ కంపెనీ వారు మంగళవారం రోజు నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్ కి విశేష స్పందన లభించిందని కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 110 మంది చివరి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్న ఈ ఇంటర్వ్యూలో వివిధ దశలలో జరిగిన ఎంపిక ప్రక్రియలో 21 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని, వారికి వార్షిక వేతనం 2.5 లక్షలు ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా తమ సంస్థ పనిచేస్తుందని, ప్రతి విద్యా సంవత్సరంలో దాదాపు 100 మంది శ్రీ చైతన్య డిగ్రీ విద్యార్థులు బహుళ జాతి సంస్థలకు ఎంపికవడమే దీనికి నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ డా ఎల్ శ్రీనివాస్, డా వి స్వర్ణలత, వైస్ ప్రిన్సిపాల్ ఎస్ కృష్ణారెడ్డి కళాశాల సిబ్బంది , కంపెనీ ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి కొయ్యలను కాల్చొద్దు

- మండల వ్యవసాయ అధికారిణి వెంకట్రామమ్మ
- నిప్పు పెడితే భూసారం కోల్పోతుంది.
- ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది.
- పొలాన్ని కలియ దున్నితినే పంటకు మేలు.



**సూర్య కోనరావుపేట**

వరికొయ్యలు పొలంలో కలియ దున్నితేనే పంటకు మేలు చేస్తాయని పంట దిగబడి పెరుగుతుందని కోనరావుపేట మండల వ్యవసాయ అధికారి వెంకట్రామమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరి కొయ్యలను కాల్చవద్దని వ్యవసాయాధికారులు చెబుతున్నప్పటికీ రైతులు పట్టించుకోవడం లేదని, వరి కొయ్యలను కాల్చితే భూసారం తగ్గడంతో పాటు పంట దిగుబడి కూడా గణనీయంగా తగ్గే ప్రమాదం ఉంది. ముఖ్యంగా పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు, రైతుమిత్ర పురుగులు నశిస్తాయి. వరి కొయ్యలను నేలలో కలియదున్నితే సేంద్రియ కర్బనశాతం పెరిగి దిగుబడులు ఐదు నుంచి పది శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్పేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయని సూచించారు. ఈ విధంగా చేస్తే రైతులపై ఎరువుల వాడకభారం తగ్గుతుంది. నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. జింక్, మాంగనీస్, ఇనుము, కాల్షియం లాంటివి పంటకు మేలు చేస్తాయి. వరి కొయ్యలను భూమిలో కలియ దున్నితే భూమిలో సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయి. జీలుగు, పచ్చిరొట్ట విత్తనాలు వేసి ఏపుగా పెరిగిన తర్వాత కలియదున్నితే భూమి సారవంతంగా మారుతుందని పేర్కొన్నారు.

## పిచ్చి కుక్క బీభత్సం.. 6 మందికి గాయాలు

**సూర్య మల్లాపూర్**

పిచ్చి కుక్క దాడిలో ఆరుగురు వ్యక్తులకు గాయాలైన ఘటన మండల ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది. మండలంలోని రాఘవపేట్, సిరిపూర్ గ్రామాల్లో శుక్రవారం ఓ పిచ్చి కుక్క బీభత్సం సృష్టించింది. ఒకేరోజు వేరు వేరు ప్రాంతాల్లో ఆరుగురిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. దింతో చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళగా లోతుగా గాయాలైన నలుగురిని మెరుగైన చికిత్స కోసం మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వైధ్యాదికారి వాహిని తెలిపారు. మరో ప్రమాయ వాటిల్లకముందే అధికారులు స్పందించి వీధి కుక్కల కట్టడికి చర్యలు తీసుకుకోవాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించిన ఎంపీపీ

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూరు గ్రామానికి చెందిన కూన శృతి పదవ తరగతి పరీక్షలో 9.8 జిపిఏ సాధించి మండల టాపర్ గా నిలవడంతో ఎంపీపీ జాజాల భీమేశ్వరి అభినందించారు. ఇబ్రహీంపట్నం మోడల్ స్కూల్ కి చెందిన విద్యార్థులు గౌ%శీ%డ హరిణి 9.5, ఒద్దె నివేద 9.5 జీపీఏ సాధించారు. వీరిని ఎంపీపీ జాజాల భీమేశ్వరి శుక్రవారం ఘనంగా సన్మానించినారు. ఉత్తమ ఫలితాలు సాధించుటకు కృషిచేసిన ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోటగిరి వెంకటస్వామి మాజీ సర్పంచులు గోధురు మురళి సినిమా నటులు, వేముల లింగారెడ్డి ప్రభాకర్, నాయకులు జాజాల జగన్ రావు , జి.రాజ గంగారం ,కునరాజు తదితరులు పాల్గొన్నారు

## ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపెల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రవేట్ పారిశ్రామిక శిక్షణ సంస్థలలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పెద్దపల్లి ఐటిఐ ప్రిన్సిపల్/కన్వీనర్ నరసింహ చారి శుక్రవారం తెలిపారు. 2024 - 25వ విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కొరకు పదవ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఒరిజినల్ ఎస్ఎస్సి మెమో, బోనఫైడ్, క్యాస్ట్, ఆధార్, టిసి ధృవపత్రాలను స్కాన్ చేసి %iti.telangana.gov.in% వెబ్సైట్ లో దరఖాస్తు రుసుము 100 రూపాయలు చెల్లించి ఆన్లైన్ ద్వారా 16 - 5 - 2024 నుండి 10 - 6 - 2024 తేది లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. అభ్యర్థుల వయస్సు ఆగస్టు ఒకటి 2024 నాటికి 14 సంవత్సరాల పూర్తి అయి ఉండాలి. రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు తమకు నచ్చిన ట్రేడ్లలో ఎక్కువ కళాశాలలో ఆప్షన్లు ఎంచుకోవాలని పెద్దపల్లి ఐటిఐ కన్వీనర్ నరసింహచారి తెలిపారు.

## కలెక్టర్‌ను సన్మానించిన టీఎన్జీవోలు

**సూర్య-పెద్దపల్లి టౌన్**

జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ముజామిల్ ఖాన్ మర్యాదపూర్వకంగా ఉద్యోగుల జేఏసీ టీ ఎన్జీవోస్ యూనియన్ కలిసి పార్లమెంటు ఎన్నికలను సజావుగా నిర్వహించినందుకు కలెక్టర్ ను సన్మానించారు. ఎలక్షన్ విధుల్లో భాగంగా ఉద్యోగులకు సంబంధించిన అన్ని మౌలిక వసతులు దగ్గరుండి పర్యవేక్షించినారని, ప్రజలకు కూడా ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిపించడం జరిగిందని ఉద్యోగులందరూ ఉత్సాహంగా ఎలక్షన్ విధుల్లో పాల్గొన్న ఉద్యోగులను కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఎలక్షన్ విధుల్లో పాల్గొన్న ఉద్యోగులందరికీ ఒక నెల వేతనాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో అధ్యక్షులు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్, ఉపాధ్యక్షులు కొమురయ్య, ఆర్గనైజ్ సెక్రెటరీ మహేందర్ రెడ్డి, రూరల్ అధ్యక్షుడు సురేష్, అర్బన్ కార్యదర్శి ప్రవీణ్ , జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, రాజేష్ కార్యవర్గ సభ్యులు రత్నం తదితరులు పాల్గొన్నారు.